W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

9-8-2025







## ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు మంత్రి పొంగులేటి రాఖీ శుభాకాంక్షలు

సోదరసోదరీమణుల మధ్య బంధాన్ని మరింత బలపరిచే రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.రాఖీ పండుగ సోదరసోదరీమణుల మధ్య స్నేహం, ప్రేమ, పరస్పర రక్షణకు ప్రతీక అని పేర్కొన్నారు.

04

## విజృంభిస్తున్న జ్వరాలు

### డెంగ్యూ పంజాకు ఇరువురు బలి

- జ్వరాలతో జిల్లా ప్రజలు విలవిల
- పారిశుద్ధ్యం పట్టని ప్రభుత్వం.
- ప్రభుత్వ నిర్లక్ష్యానికి బలవుతున్న ప్రజలు
- అరాచకంగా రక్త పరీక్షల దోపిడీ



02



# కుర్చీ ధ్యాసే తప్పా ప్రజల బాధలు పట్టవా!

### కాంగ్రెస్ మాయమాటలతో గారడి చేస్తుంది

- ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో మాదే విజయం
- కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల కో ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి

ఖమ్మం, మహా

06

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మాయమాటలతో ముంచి, పాలనను గాలికొదిలేసిందని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జాతీయ నాయకులు, కర్ణాటక-తమిళనాడు రాష్ట్రాల కో-ఇన్‌ఛార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా బీజేపీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ, ప్రపంచంలోని అగ్ర ఆర్థిక శక్తుల్లో నాలుగో స్థానానికి చేరిందని చెప్పారు. ఇది రాజకీయ నాయకత్వ సమర్థతకు నిదర్శనమన్నారు. “మోదీ ప్రజల మధ్యకు వచ్చి సేవకుడిగా ఉంటారు, కానీ మన రాష్ట్ర నాయకులకు అధికారమే పరమావధి. వాళ్లకు ‘కుర్చీ ఫస్ట్, ప్రజలు నెక్స్ట్, దేశం లాస్ట్.’ మాకు మాత్రం ‘దేశమే మొదటి ఆదేశం’,” అని అన్నారు.




## విద్యార్థుల హాస్టళ్లు

విద్యార్థుల హాస్టళ్లలో నాణ్యమైన ఆహారం లేకపోవడం వల్ల పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారని పొంగులేటి సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు.

## చింతలతండా సుందర ప్రాంతం పర్యాటక కేంద్రం

### డెంగ్యూ పంజాకు ఇరువురు బలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండల పరిధిలో సుమారు 2,500 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న దట్టమైన అటవీ ప్రాంతం. ఈ ప్రాంతంలో కాకతీయ రాజుల కాలంనాటి ఆనవాళ్లు చెక్కుచెదరకుండా నేటికీ ఎన్నో ఉన్నాయి. ఎత్తైన గుట్టల సమాహారం. దట్టమైన అటవీ ప్రాంతం. పలు రకాల వృక్షజాతులు ఇక్కడ అడవికి సొంతం. చాలా రకాల వన్యప్రాణులకు సైతం మనుగడకు ఆలవాలం. ఎత్తయిన గుట్టలు, నిండైన పచ్చని చెట్లు, పక్షుల కిలకిలారావాలతో ఆహ్లాదకర సుందర వాతావరణం మానవాళికి ప్రకృతి వరప్రసాదం.



05

# విజృంభిస్తున్న జ్వరాలు



## డెంగ్యూ పంజాకు ఇరువురు బలి

- జ్వరాలతో జిల్లా ప్రజలు విలవిల
- పారిశుద్ధ్యం పట్టని ప్రభుత్వం
- ప్రభుత్వ నిర్లక్ష్యానికి బలవుతున్న ప్రజలు
- అరాచకంగా రక్త పరీక్షల దోపిడీ

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో డెంగ్యూ పంజా విసురుతుంది. రెండు రోజులు ఇద్దరు మృతి చెందగా, వందలాదిమంది రోగులు ఆసుపత్రి బెడ్స్ పై విలవిలలాడుతున్నారు. ఎక్కడ కూడా విష జ్వరాలు లేవని అధికారులు గంభీరంగా చెబుతున్నప్పటికీ, విష జ్వరాలు చాప కింద నీరుల విస్తరించి ఉమ్మడి జిల్లా ప్రజలను ఆందోళన గురి చేస్తున్నాయి. జిల్లాలో వర్షాలు కురిసిన వెంటనే ప్రజలకు విష జ్వరాలు ప్రాణాంతకమవుతున్నాయి. పారిశుధ్య సమస్యలు, నీటి నిలిచిపోవడంలాంటి నిర్లక్ష్యాల వల్ల ప్రతి ఇంట్లోనూ ఒక్కరు కాదు, కుటుంబమంతా మంచాన పడుతున్న దృశ్యాలు దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో డెంగ్యూకు సంబంధించి అధికారిక గణాంకాలే వణికించేలా ఉన్నాయి. ప్రభుత్వ వైద్య సేవల వైఫల్యం, ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడీ రెండూ కలిసొచ్చి ప్రజలను అల్లాడిస్తున్నాయి. వారం రోజుల్లో పదిమంది ప్రాణాలు కోల్పోవడం, శతాధిక గ్రామాలు హాట్‌స్పాట్‌లుగా గుర్తించబడటం ప్రజా ఆరోగ్య వ్యవస్థలో భయానక శూన్యతను సూచిస్తోంది.

ఖమ్మం, మహా

### జ్వరాల దాడిలో ఖమ్మం విలవిల

వర్షాకాలం వచ్చిందంటే ప్రకృతి ఉల్లాసించాలి. కానీ ఖమ్మంలో వర్షం కురిస్తే ఇంటికో జ్వరం కట్టే పరిస్థితి ఏర్పడుతోంది. జిల్లా ఆసుపత్రులు జ్వర బాధితులతో నిండిపోయాయి. గత పది రోజుల్లో ఖమ్మం జిల్లాలోనే పదిమంది వరకు జ్వరాలకు బలయ్యారు. ముఖ్యంగా డెంగ్యూతో బాధపడుతున్న చిన్నారుల బాధలు, వారికి తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న ఆందోళనలకు అంతే లేదు. తనికెళ్ల గ్రామానికి చెందిన హరిత (35) డెంగ్యూతో మరణించగా, కిష్టాపురానికి చెందిన పందిరి అప్పిరెడ్డి (24) వైరల్ ఫీవర్‌తో మృతి చెందారు. వీరి మరణాలతో గ్రామాల్లో విషాదం అలుముకుంది. ఈ రెండు మరణాలు బయటికి వచ్చినవే. ఇప్పటివరకు ఖమ్మం జిల్లాలో 354 డెంగీ కేసులు నమోదవ్వగా, భద్రాద్రిలో 130 కేసులు గుర్తించబడ్డాయి. అనధికారికంగా చూస్తే ఈ సంఖ్య దానికి రెట్టింపయ్యే అవకాశముంది.

### సర్వేలు చేస్తే చాలా? చర్యలు కావాలి..!

ఆరోగ్యశాఖ జ్వరాల సర్వేలు నిర్వహిస్తోంది. శాంపిల్స్ తీసుకుని గణాంకాలుగా ప్రకటిస్తోంది. కానీ అవి గణాంకాలకే పరిమితమవుతున్నాయే తప్ప నివారణ చర్యల రూపంలో అన్వయించడంలేదు. 'ఫ్రై డే – డ్రై డే' కార్యక్రమాలు కొన్ని గ్రామాల్లో మాత్రమే జరుగుతున్నాయి. ప్రభుత్వ యంత్రాంగం తన పని తాను చేసుకుంటున్నట్టు మాత్రమే కనిపిస్తోంది. ప్రతి వర్షాకాలానికీ ఇదే వేదన, ఇదే బాధ. ప్రజలు పడే బాధలపై పాలకులు మౌనం వహిస్తే... పాలనకి అర్థమే ఏముంటుంది? డెంగ్యూ నివారణ పేరుతో కేవలం పోస్టర్లు ముద్రించి, ప్రెస్ నోట్లకు పరిమితమవ్వకుండా గ్రామగ్రామాన మేల్కొలుపు కార్యక్రమాలు, పారిశుధ్య చర్యలు, సరిపడే మందులు, రక్త పరీక్షల ఖర్చులను నియంత్రించే చర్యలు తక్షణం చేపట్టాలి.

### ప్రైవేటు ఆసుపత్రుల్లో దోపిడీ

వైరల్ జ్వరాల కారణంగా ప్రజలు ఆసుపత్రులకు పరుగులు పెడుతున్న నేపథ్యంలో, ప్రైవేటు ఆసుపత్రులు మోసపూరిత వైద్యం పేరుతో వసూళ్లకు పాల్పడుతున్నాయి. గంటగంటకూ రక్త నమూనాలు తీస్తూ, ఒక్కొక్కరికి వేలల్లో బిల్లులు వేస్తున్న తతంగం నడుస్తోంది. ప్లేట్‌లెట్లు పడిపోతున్నాయంటూ హడావుడి చేస్తూ రోగుల భయాన్ని ఫెడుగా మార్చుతున్నారు. ఇదే సమయంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది తగిన స్థాయిలో అందుబాటులో లేకపోవడం, మందుల కొరతలు ప్రజలను ప్రైవేటు ఆసుపత్రుల వైపు తోసేస్తోంది.

### పడకేసిన పారిశుధ్యం

ఖమ్మంలో పారిశుధ్య పరిస్థితులు శోచనీయం. వర్షాల తర్వాత వాసనగొట్టే చెత్తకుప్పలు, మురుగు కాలువలలోకి కలిసిన తాగునీటి పైపులు, నిలిచిన నీరు దోమల పెంపకానికి వీలుగా మారాయి. పంచాయతీలకు పాలకవర్గాలు లేకపోవడం, మున్సిపాలిటీలలో సమర్థవంతమైన వ్యవస్థ రాకపోవడం ఇవన్నీ కలిపి ప్రజల ఆరోగ్యాన్ని ముప్పులో నెట్టాయి.

### యంత్రాంగం స్పందించలేదు

గత నాలుగేళ్ల గణాంకాల ఆధారంగా 82 గ్రామాలు డెంగ్యూ హాట్‌స్పాట్‌లుగా గుర్తించబడ్డాయి. వీటిలో తిరుమలాయపాలెం, కొణిజర్ల, నేలకొండపల్లి, రఘునాథపాలెం, బోనకల్, ముదిగొండ తదితర మండలాల్లో ఏడాదికి కనీసం 200 కేసులు నమోదవుతున్నాయి. అయినా అక్కడ ప్రత్యేక శుద్ధి చర్యలు, శానిటేషన్ డ్రైవులు, దోమ నివారణ చర్యలు లేవు.

## తనికెళ్లలో డెంగ్యూ బారినపడి మహిళ మృతి

**ఖమ్మం , మహా:** ఖమ్మం జిల్లా, కోనిజర్ల మండలం తనికెళ్ల గ్రామంలో డెంగ్యూ జ్వరంతో ఓ మహిళ మృతి చెందింది. గ్రామానికి చెందిన కూచిపూడి నవీన్ భార్య హరిత (35) గత నాలుగు రోజులుగా జ్వరంతో బాధపడుతున్నారు. మొదట ఆమెను స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లగా, మెరుగైన చికిత్స కోసం ఖమ్మం, ఆ తర్వాత హైదరాబాద్‌కి తరలించారు. అయితే శరీరంలోని ప్లేట్‌లెట్ కౌంట్ తగ్గిపోవడంతో ఆరోగ్యం మరింత విషమించింది. హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ హరిత మరణించారు. ఆమె పార్థివదేహాన్ని గురువారం రాత్రి గ్రామానికి తీసుకువచ్చారు. హరిత మృతి నేపథ్యంలో గ్రామంలో విషాదచాయలు అలముకున్నాయి. ఆమెకు భర్తతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. గ్రామస్థులు ప్రభుత్వం తక్షణం స్పందించి డెంగ్యూ నివారణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



## ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యుల ఏకగ్రీవం



**ఖమ్మం, మహా:** ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) జాతీయ కౌన్సిల్ సభ్యుల ఎన్నిక గురువారం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో ఏకగ్రీవంగా జరిగింది. కన్నుల పండువగా జరిగిన ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామ్ నారాయణ గారు, యూనియన్ సీనియర్ నాయకులు, ఆంధ్రజ్యోతి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో చీఫ్ నలజాల వెంకట్రావు గారు సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఖమ్మం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో శుక్రవారం జరిగిన నామినేషన్ల కార్యక్రమంలో జిల్లా నుండి రెండు నామినేషన్లు దాఖలు కావడంతో ఎన్నిక ఏకగ్రీవం అయింది. ఐజేయు నూతన సభ్యులను జెడ్పీ మీటింగ్ హాల్లో జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో సంఘ నాయకులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్య లో పాల్గొని అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామ్ నారాయణ గారు మాట్లాడుతూ తమను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

03
FOLLOW: @ANNTELUGU
9-8-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# పాలస్తీనా ర్యాలీల వెనుక అసలైన అజెండా ఏంటీ?

## విదేశీ సంఘటనలపై ర్యాలీలు - స్థానిక సమస్యలపై మౌనం ఎందుకు?

- విద్యార్థులను రాజకీయ ఆయుధాలుగా మార్చే ప్రమాదకర దిశ
- మానవతా విలువలు కాదు .. ఇది ఓ రాజకీయ నాటకమే
- దేశ సేవ అంటే విదేశీ వాదనలకోసం కాదు - దేశ భద్రత కోసమే
- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు.

**ఖమ్మం, మహా:** ఖమ్మం పట్టణంలో కమ్యూనిస్టులు, కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు, విద్యా సంస్థల యజమానులు, డాక్టర్లు, లాయర్లు, వివిధ సంఘాలవారు కలిసి ఎంతో వైభవంగా పాలస్తీనా మద్దతుతో ఓ మానవతా సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. వీధులు నినాదాలతో మార్మోగాయి, విద్యార్థుల చేతుల్లో జెండాలు, పోస్టర్లు. మానవతా విలువల పేరుతో ఈ మహా ప్రదర్శన జరిగినా, ఇది నిజంగా మానవతా పరమార్థానికేనా? దేశానికి శత్రువుగా ఉన్న వారికి మద్దతు పలికే చర్య అని బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ప్రశ్నించారు.

### స్థానిక సమస్యలపై ఎందుకీ మౌనం?

పాలస్తీనా గురించి మాట్లాడే నాయకులు, ఖమ్మం జిల్లా లోనూ, రాష్ట్రంలోనూ జరుగుతున్న వైద్య దోపిడీపై, డ్రగ్ మాఫియా గుట్టలపై, ప్రభుత్వ వైద్యం పతనంపై ఒక్క మాటైనా మాట్లాడారా? గ్రామీణ యువత డ్రగ్ మాఫియాల బలిగా మారుతున్నప్పుడు %-% ఎక్కడ ఉంది విద్యార్థి సంఘాల గళం? సొంత సమస్యలపై నోరు విప్పని వారు, విదేశీ ఇష్యూలపై మాత్రమే ఎందుకు విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నరా? ఈ ర్యాలీలో విద్యార్థులను ప్రైవేట్ స్కూళ్ల నుండి తీసుకురావడం, తల్లిదండ్రుల అనుమతికి భిన్నంగా వారికి జెండాలు పట్టించి ర్యాలీలో నడిపించడం %-% ఇదెంత దుర్మార్గం? విద్యార్థుల సమయాన్ని రాజకీయ ప్రయోజనాలకోసం తాకట్టు పెట్టడం, ఒక బాధ్యతాయుత సమాజానికి తగినదేనా? బాల్యంలోనే విదేశీ రాజకీయాల్లోకి లాగడం ఎంత ప్రమాదకరమో అంతగా గుర్తించడంలేదు.

### ఇది మానవతా ఉద్యమమా? మత రాజకీయమా?

ఈ ర్యాలీలకు నాయకత్వం వహించిన పక్షాలు, హమాస్ ఉగ్రవాద దాడులను ఖండించలేకపోయారు. భారత దేశంపై విరోధాన్ని, ప్రధాన మంత్రిపై ద్వేషాన్ని ఎగబెట్టే వేదికగా పాలస్తీనా పేరును ఉపయోగించడమేగానీ, నిస్వార్థ మానవతా సంఘీభావం కనిపించలేదు. పాలస్తీనా గతంలో భారతదేశానికి వ్యతిరేకంగా ఉన్న పాకిస్తాన్‌కు మద్దతిచ్చినప్పుడు వీరు ఎక్కడ దాగి ఉన్నారు?



### ఇజ్రాయెల్ మద్దతు - మరచిపోలేని స్నేహబంధం

1971లో బంగ్లాదేశ్ యుద్ధంలో, 1999 కార్గిల్ యుద్ధంలో, పుల్వామా దాడి తర్వాత - ఇజ్రాయెల్ మాత్రమే భారత్ పక్షంగా నిలిచింది. అత్యాధునిక సాంకేతికత, రక్షణ వ్యవస్థల్లో సహకరించింది. అదే సమయంలో పాలస్తీనా మాత్రం మౌనంగా ఉండి, పాకిస్తాన్‌కు పరోక్ష మద్దతు తెలిపింది. అలాంటి దేశం కోసం ర్యాలీ చేయడమే దేశభక్తిగా భావించాలా?

### నిజమైన మానవతా ఉద్యమానికి దారి అదే కాదు

జవాన్ల రక్త తర్పణాన్ని గుర్తుపెట్టుకుని, దేశ భద్రత కోసం పోరాడే సైనికుల సేవలను గుర్తు చేసుకోవడం, వారిని గౌరవించడం %-% అదే నిజమైన మానవతా సంఘీభావం. విదేశీ దేశాల రాజకీయాలను మన దేశంలోని ప్రజలకు వినిపించడం ద్వారా ఓ మతపరమైన, రాజకీయ ప్రేరణతో నడిచే డ్రామాని మానవతా ఉద్యమంగా చిత్రీకరించడమంటే, నిజమైన విలువలను అపహాస్యం చేయడమే. అని నెల్లూరి ఆవేదన వ్యక్తం చేశారు.

# రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ

**ఖమ్మం సిటీ, మహా:** రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు రాష్ట్రంలోని ప్రతి ఒక్క అక్కా, చెల్లెలికి హృదయ పూర్వక రాఖీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ రాఖీ పండుగ అనేది అన్నా-చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అని, కుటుంబ విలువలను గుర్తుచేసే పండుగ అని పేర్కొన్నారు. ఇవాళ ఉన్న సామాజిక పరిస్థితుల్లో పురుషులంతా మహిళల పట్ల మరింత గౌరవ భావనతో మెలగాలని సూచించారు. మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, వారికి సమాన అవకాశాలు కల్పించాలన్నారు. మహిళలకు రాజకీయ, వ్యాపార వాణిజ్య అవకాశాల్లో స్థానం కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు (కేసీఆర్) తన పరిపాలనలో మహిళలకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి రాష్ట్ర స్థాయిలో మహిళల సంక్షేమం కోసం అనేక విప్లవాత్మక కార్యక్రమాలను ప్రారంభించారన్నారు. మహిళల ఆరోగ్య, ఆర్థిక, సామాజిక భద్రత కోసం అనేక పథకాలను అమలు చేశారని, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ వంటి పథకాలతో పేద కుటుంబాల యువతుల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం అందించారన్నారు.

# దయాకర్ రెడ్డి పరామర్శ

**ఏదులాపురం ,మహా:** సాయిగణేష్ నగర్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ యువకుడు మెడికంటి రాజవర్ధన్ రెడ్డి అలియాస్ అర్జున్ రెడ్డి మద్యం మత్తులో గురువారం రాత్రి ఆ కాలనీ సెక్రటరీ మెరుగు భాస్కర్‌తో అకారణంగా వాగ్వాదానికి దిగాడు. ఈ క్రమంలో ఆ గొడవను ఆపాలని ప్రయత్నించిన సుదర్శన్‌పై రాజవర్ధన్ రెడ్డి కత్తితో పొట్టపై, వీపుపై దాడి చేసి గాయపరిచాడు. దీంతో సుదర్శన్‌కు తీవ్ర రక్తస్రావం జరిగింది. గాయపడిన సుదర్శన్‌ను శుక్రవారం ఉదయం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ఆసుపత్రిలో పరామర్శించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకునేలా పోలీసులతో మాట్లాడతానని ఆయన హామీ ఇచ్చారు.

# జాతీయ నులిపుగులు నివారణ దినోత్సవంపై టాస్క్ ఫోర్స్ సమావేశం



**మధిర, మహా:** మధిర మండలంలో జాతీయ నులిపుగులు నిర్మూలన దినోత్సవం నిర్వహణ కోసం టాస్క్ ఫోర్స్ సమావేశం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించారు. ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బానోత్ కలావతిభాయి ఆదేశాల మేరకు ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మటూరుపేట, దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు పాల్గొన్నారు. ఆగస్టు 11న జరగనున్న నేషనల్ డీ వార్మింగ్ డే సందర్భంగా గ్రామాల్లోని అంగన్వాడీలు, పాఠశాలల్లో 1 నుంచి 19 ఏళ్ల లోపు పిల్లలకు అల్బెండాజోల్ మాత్రలు వయసును బట్టి సరిపడా డోసులో ఇవ్వనున్నారు. పారా మెడికల్ సిబ్బంది మరియు ఇతర శాఖల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి. వెంకటేశ్వర్లు, డా. పృథ్వీ, సీడీపీవో బాల త్రిపురసుందరి దేవి, ఎంఈఓ వై. ప్రభాకర్ రావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వి. వెంకటేశ్వర్లు, హెచ్ఈఓ శరత్ బాబు, ఇతర శాఖల సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# పూడిక తొలగింపు పనులు ప్రారంభం



సత్తుపల్లి, మహా: సత్తుపల్లి మండలం బేతుపల్లి పెద్ద చెరువు ప్రధాన కాలువలో పూడిక మట్టిని తొలగించే పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ శుభ్రత పనులను జేసీబీ ద్వారా వేగంగా చేపట్టారు. పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలువల శుభ్రత పనులు నిర్దిష్ట సమయంలో పూర్తి చేసి, చివరి ఆయకట్టు వరకు నీరు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# విశ్రాంత ఉద్యోగులకు సేవలందిస్తున్నాం



**సత్తుపల్లి, ఆగస్టు 8: మహా:** విశ్రాంత ఉద్యోగుల సంక్షేమం కొరకు నిరంతర సేవలు అందిస్తూ ప్రభుత్వ పరంగా రావలసిన బకాయిల కొరకు దశలవారీగా ఉద్యమాలు నిర్వర్తిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు వనమారెడ్డి చెంచిరెడ్డి, సత్తుపల్లి యూనిట్ ప్రధాన కార్యదర్శి బద్రుద్దీన్ అన్నారు. శుక్రవారం సత్తుపల్లి లోని కార్యాలయంలో విశ్రాంత ఉద్యోగులకు జిల్లా సంక్షేమశాఖ గుర్తింపు కార్డులను 175 మందికి ఉచితంగా సంఘ పక్షాన అందచేసారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ చేసిన వారికి బకాయీలను సకాలంలో చెల్లించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయిందని అన్నారు. ఉద్యోగ జేఏసికి ప్రభుత్వం హామీ ఇచ్చిన తేదీ ఆగస్టు15 వరకు వేచి చూసి ఆతరువాత ఉద్యమ కార్యాచరణను చేపడతామని తెలిపారు.

మహా పత్రిక
ANN తెలుగు

# ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకం కలిగించాలి

## జిల్లా ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి
- ఖమ్మం జిల్లా ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ సమావేశం నిర్వహించిన కలెక్టర్ అనుదీప్

**ఖమ్మం, మహా:** ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా ప్రధాన ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సుడా క్రింద జిల్లా ఆసుపత్రిలో 13 అభివృద్ధి పనులు 25 కోట్ల రూపాయలతో చేపట్టామని అన్నారు. 23 కోట్ల 75 లక్షలతో చేపట్టిన 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. తక్కువ ఖర్చుతో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఉపయోగపడే యంత్రాల కొనుగోలు, ఇతర సౌకర్యాల కల్పనకు ప్రతిపాదనలు అందించాలని, అవసరమైన నిధులను తప్పనిసరిగా మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం ఆసుపత్రి నందు పేషెంట్లకు ఉపయోగపడే విధంగా టాయిలెట్స్ మరమ్మత్తు పనులను వేగంగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లా ఆసుపత్రిలోని వివిధ విభాగాల్లో అందుబాటులో ఉన్న యంత్రాలు, వాటి ప్రస్తుత స్థితి గతులపై రిపోర్ట్ తయారు చేయాలని, మరమ్మత్తుకు గురైన యంత్రాలను బాగు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రికి అవసరమైన ఇన్ ఫ్రా సౌకర్యాలపై ప్రభుత్వానికి నివేదిక అందించాలని అన్నారు. ప్రజలలో ప్రభుత్వ వైద్యం పట్ల నమ్మకం కలిగించేందుకు ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం చాలా కీలకమని, మన ఆసుపత్రికి కార్పొరేట్ లుక్ తీసుకుని రావాలని అన్నారు. ఆసుపత్రి అంతర్గతంగా సిసి రోడ్ల నిర్మాణం చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని, డి.ఎం.ఎఫ్.టి. లేదా ఇతర నిధుల నుంచి మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎం. నరేందర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. కళావతి బాయి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, వివిధ విభాగాల అధిపతులు, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వరరావు, వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమం

**ఖమ్మం, మహా:** ఇళ్ల వద్ద ఉతికిన బట్టలు ఆరవేయడానికి ఇనుప తీగల (దండెం) వినియోగం వల్ల విద్యుత్ ప్రమాదాలు సంభవిస్తున్న నేపథ్యంలో ఖమ్మం జిల్లా విద్యుత్ శాఖ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టింది. "ఇనుప దండెం తొలగించండి – ప్లాస్టిక్ తాడు వినియోగించండి" అనే నినాదంతో జిల్లా వ్యాప్తంగా శుక్రవారం విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఇళ్లకు వచ్చే సర్వీస్ వైర్లు, వాటిని సపోర్ట్ చేసే తీగలు వాన, ఎండల ప్రభావంతో దెబ్బతిని, ఇనుప దండెం ద్వారా విద్యుత్ గోడలకూ, దండెం తగిలే బట్టలకూ ప్రసరించే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. తడిగా ఉన్న బట్టల వల్ల విద్యుత్ ప్రసారం ఇంకా గట్టిగా జరిగి, షాక్‌తో మరణాల వరుస నమోదవుతోందని చెబుతున్నారు. ఈ పరిస్థితి ముఖ్యంగా ఇనుప రేకుల ఇళ్లలో, షెడ్లలో ఎక్కువగా కనిపిస్తున్నది. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ప్రమాదాలపై అవగాహన లేక చాలామంది గృహిణులు ప్రాణాలు కోల్పోతున్నారని అధికారులు ఆవేదన వ్యక్తం చేశారు.



## తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలి

**నేలకొండపల్లి, ఆగస్టు 8 మహా:** తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీయుజేఏసీ జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. నేలకొండపల్లి మండలం లోని నాచేపల్లి గ్రామానికి చెందిన మందడి వెంకటేశ్వరరావు ను రాష్ట్ర కమిటి సభ్యులుగా శుక్రవారం నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల ప్రపుల్ రాంరెడ్డి నియామకపు పత్రాలను జిల్లా–అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడ మాట్లాడారు... ఉద్యమకారులకు తెలంగాణ ప్రభుత్వం 250 గజాల స్థలం తో పాటు ఇంటి ని మంజూరు చేయాలని –కోరారు. ఆరోగ్యకార్డులను అందించాలని కోరారు. రైలు, బస్సు పాసులను ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తీగ రాములు, జీ.నాగమణి, బీ.నాగేశ్వరరావు, కాకామాను మల్లిఖార్జున్ పాల్గొన్నారు.



## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం,మహా:** కలెక్టరేట్ ఆవరణలోని ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి శుక్రవారం తనిఖీ చేశారు. నెలవారి తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసి, గోడౌన్ రూం సీల్ ను పరిశీలించి, గోడౌన్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని ఆర్.అండ్ బి. అధికారులను ఆదేశించారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా, గోడలలో నీరు ఇంకకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం సీసీ కెమెరాల పని తీరును పరిశీలించి తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేసి భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీగా చేస్తున్న డ్యూటీలో ఖచ్చితంగా సమయపాలన పాటించాలని, భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ ఏం. ఏ. రాజు, డిటి అన్సారీ, ఆర్ అండ్ బి ఏఈఈ లలిత, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.



## బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వవలసిందేబీ ఆర్జేసి కృష్ణ

**ఖమ్మం సిటీ, మహా:** బీసీ కులస్తులకు పాలకులు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వవలసిందే అని మున్నూరు కాపు సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ అన్నారు.మున్నూరు కాపు కులస్థుల సమావేశం శుక్ర వారం కృష్ణ నివాసంలో జరిగింది. ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపులు మిగతా బీసీ కులస్తులను కలుపుకొని 42% రిజర్వేషన్ సాధించేలా కృషి చేయా లన్నారు. మిగతా కులాల సహకారం తో ఖమ్మం కార్పొరేషన్ మేయర్ స్థానమే లక్ష్యంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని సూచిం చారు. రాజకీయ పార్టీలు కూడా మున్నూరుకాపుల కు ఎన్నికల్లో సముచిత స్థానా లు కేటాయించాలని,అప్పుడే ఆయా పార్టీల కు తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు మంత్రి పొంగులేటి రాఖీ శుభాకాంక్షలు

ఖమ్మం, మహా. సోదరసోదరీమణుల మధ్య బంధాన్ని మరింత బలపరిచే రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.రాఖీ పండుగ సోదరసోదరీమణుల మధ్య స్నేహం, ప్రేమ, పరస్పర రక్షణకు ప్రతీక అని పేర్కొన్నారు. కుటుంబ విలువలు, ఆప్యాయతలు పెంపొందించే ఈ పండుగ అందరికీ ఆనందం, ఐక్యతను అందించాలని ఆకాంక్షించారు.



## బొగ్గు గనుల ప్రాంతాల్లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పర్యటన

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 8 (మహా):** సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలో ఉన్న బొగ్గు గనుల ప్రాంతాల్లో సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూమెంట్)చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బాధావత్ వెంకన్న శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. కొత్తగూడెం ఏరియాలోని కిష్టారం ఓసి, జెవిఆర్ ఓ.సి, జెవిఆర్ సి.హెచ్.పిలో పర్యటన అనంతరం కొత్తగూడెం జిఎం కార్యాలయం నందు వివిధ విభాగాధిపతులతో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాధావత్ వెంకన్న సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం శాలెం రాజు నూతనంగా అనుమతులు వచ్చిన ప్రాజెక్టు వికే ఓ.సి ఉపరితల మైన్ వివరాలను వాటి యొక్క రికార్డులను వివరించారు. బొగ్గు ఉత్పత్తి రవాణా ఓబి బ్లాస్టింగ్ లోడింగ్ పనులను జిఎం ఎం.షాలేం రాజుని డైరెక్టర్ అడిగి తెలుసుకున్నారు. బొగ్గు యొక్క నాణ్యతను పరిశీలించి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని బొగ్గు ఉత్పత్తి రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించి రవాణాకు ఎటువంటి ఆటంకాలు కలుగకుండా ముందస్తు జాగ్రతలతో బొగ్గు నాణ్యత సామర్థ్యం ఉత్పతి ఐయే లాగా చూడాలని అలాగే ఉపరితల గనుల్లో ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలతో బొగ్గు ఉత్పత్తి తీయాలని సూచించారు. సింగరేణిలో ప్రతి ఒక్కరూ అంకితభావం పనిచేసి సంస్థ పురోభివృద్ధిలో భాగస్తులు అవ్వాలని పిలుపునిచ్చారు.



# చింతలతండా సుందర ప్రాంతం...
# ఇక పర్యాటక కేంద్రం

## రూ 22.39 కోట్లతో అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం

### జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో కృషితో కార్యరూపం

**జూలూరుపాడు, ఆగస్టు 08, (మహా):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండల పరిధిలో సుమారు 2,500 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న దట్టమైన అటవీ ప్రాంతం. ఈ ప్రాంతంలో కాకతీయ రాజుల కాలంనాటి ఆనవాళ్లు చెక్కుచెదరకుండా నేటికీ ఎన్నో ఉన్నాయి. ఎత్తైన గుట్టల సమాహారం. దట్టమైన అటవీ ప్రాంతం. పలు రకాల వృక్షజాతులు ఇక్కడ అడవికి సొంతం. చాలా రకాల వన్యప్రాణులకు సైతం మనుగడకు ఆలవాలం. ఎత్తయిన గుట్టలు, నిండైన పచ్చని చెట్లు, పక్షుల కిలకిలారావాలతో ఆహ్లాదకర సుందర వాతావరణం మానవాళికి ప్రకృతి వరప్రసాదం. ఈ సుందర వాతావరణం అందరికళ్లను కట్టిపడేస్తోంది. కొద్దిసేపైనా ఆ పచ్చని వాతావరణాన్ని ఆస్వాదించాలని మనసును ఆహ్వానిస్తుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కొన్ని నెలల క్రితం చింతలతండా గ్రామ సందర్శనకు వచ్చారు. ఆ ప్రాంతంలో మునగ తోట సాగు చేయాలని రైతులకు వివరించారు. అదే సమయంలో ఆ ప్రాంత పచ్చని ఆహ్లాదకర వాతావరణం జిల్లా కలెక్టర్ ను సైతం ఆలోచింపజేసింది. ఇదే ఇప్పుడు చింతలతండా ప్రాంతం పర్యాటక కేంద్రంగా రూపుదిద్దేందుకు కార్యరూపం దాల్చనుంది. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ రాహుల్ సంయుక్త కృషితో రెండు రోజుల క్రితం ప్రత్యేక బృందం చింతలతండా అటవీ ప్రాంతాన్ని ప్రత్యేకంగా పరిశీలించింది.



పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి అవసరమైన ఆలోచనలు చేసింది. ఇందులో భాగంగానే ఆ ప్రాంతం పర్యాటక అభివృద్ధి కోసం రూ 22.39 కోట్లతో ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి తాళ్లూరి రవి మహా విలేకరితో శుక్రవారం మాట్లాడారు. జిల్లా అధికారుల ప్రత్యేక కృషితో చింతలతండా ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధమైనట్లు తెలిపారు. ఇందులో భాగంగానే ప్రత్యేక అధికారుల బృందం కూడా ఆ ప్రాంతంలో పర్యటించిందని అన్నారు. పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలంటే ఆ ప్రాంతంలో పర్యాటకులకు అవసరమైన అన్ని వసతులు ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. ఈ మేరకు అక్కడ వసతి కోసం ఇళ్లు, పందిళ్లు, అరుగులు, బెడ్లు, లైటింగ్ వంటి ఏర్పాట్ల కోసం ఐదు హోమ్ స్టేలను ఒక్కొక్కటి ఐదు లక్షల వ్యయంతో 25 లక్షలు, సోలార్ విద్యుత్తు మరియు వీధి దీపాల కోసం 3 లక్షలు, శానిటేషన్ కోసం 6 లక్షలు, మెటల్ సైన్ బోర్డు కోసం 50,000, ఓపెన్ ఎయిర్ థియేటర్ కోసం 10 లక్షలు, సాంస్కృతిక కేంద్రం కోసం 15 లక్షలు, గుట్ట పైకి రోప్ వే కోసం 20 కోట్లు, చింతలతండా గ్రామం నుంచి ముసలమ్మ అమ్మవారి గుడి వరకు 1.8 కోట్లతో రోడ్డు నిర్మాణం మొత్తం 22. 39 కోట్ల వ్యయంతో కూడిన ప్రణాళికను ఉన్నతాధికారులకు పంపించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం నుంచి అనుమతి వెంటనే వస్తే కొద్ది రోజుల్లోనే జూలూరుపాడు మండల పరిధిలోని చింతలతండా ప్రాంతం పర్యాటక కేంద్రంగా పర్యాటకులతో సందడిగా మారడంతో పాటు ఆ ప్రాంతం కొత్త అందాలను సంతరించుకోనుంది.

# వనమహోత్సవానికి ఏర్పాట్లు

### ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్



**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలంలో వనమహోత్సవానికి ఎంపీడీవో మల్లెల రవీంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం గేటుకారేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆర్ అండ్ బీ రోడ్డు ఇరువైపు తుప్పలను తొలగించి మొక్కలు నాటటానికి గుంతలు తవ్వే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వనమహోత్సవంలో ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాలు,పాఠశాలలలో మొక్క నాటటానికి ప్రణాళిక సిద్దం చేసినట్లు తెలిపారు. నాటిన మొక్కలు రక్షణకు ఏర్పాట్లు చేయటం జరుగుతుందన్నారు. వనమహోత్సవంలో ప్రజలు పాల్గని జయప్రదం చేయాలని కోరారు. ఏపీఓ కోటేశ్వరావు, కార్యదర్శి పార్వతి, టీఏ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గన్నారు.



## ఘనంగా శ్రావణ శుక్రవారం మహాలక్ష్మి వ్రతాలు

**కారేపల్లి, మహా:** శ్రావణ శుక్రవారం సందర్భంగా కారేపల్లిలో మహాలక్ష్మి వ్రత పూజలు నిర్వహించారు. శ్రావణమాసం మూడో శుక్రవారం శుభప్రదమనే నమ్మకంతో మహిళలు ఆలయాలతో పాటు, ఇళ్లలోనే శ్రావణమాస ప్రత్యేక పూజలు, వ్రతాలు చేసుకున్నారు. తెల్లవారు జామునుండే అలయాలు, ఇండ్లలో సందడి నెలకొంది. రాఖీ పండుగతో కారేపల్లిలో రాఖీ దుకాణాలు రద్దీగా మారాయి. బస్టాండ్ సెంటర్‌లో దుకాణాదారులు తమ షాపు ముందు రాఖీల అమ్మకాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోని రకరకాల రాఖీలను అమ్మకాలకు పెట్టారు. ఆడబిడ్డలు తమ సోదరులకురాఖీలు కట్టటానికి ముందస్తుగా రాఖీలను కొనుగోలు చేస్తుండటంతో రాఖీ, స్వీటు దుకాణాలు సందడిగా మారాయి.

## వైభవంగా వరలక్ష్మీ వ్రతం



**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలంలో వైభవంగా వరలక్ష్మీ వ్రతం ప్రత్యేక పూజలు చేసిన మహిళలు. శ్రావణమాసం పర్వది నాన్ని పురస్కరించుకొని నిర్వహిం చిన వరలక్ష్మీ వ్రత కార్యక్రమాన్ని శుక్రవారం వైభవంగా జరిపిం చారు. మండలంలోని పలు ఆల యాలలో, గృహాలలో సామూహిక వరలక్ష్మీ వ్రత కార్యక్రమాన్ని మహిళలు నిర్వహించారు.

## విద్యుత్ సరఫరా నిలిపివేత




**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలంలోని చేగొమ్మ 33/11 విద్యుత్ ఉప కేంద్రం పరిధిలో పలు గ్రామాలకు శనివారం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని కూసుమంచి ఏఈ అశోక్ తెలిపారు. మెయిన్టెనెన్స్ ప్రోగ్రాంలో భాగంగా విద్యుత్ ను నిలిపివేస్తున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చేగొమ్మ, ముత్యాలగూడెం, కేశ్వాపురం గ్రామాలతో పాటు వ్యవసాయ మోటర్ కనెక్షన్లకు ఉదయం 9గంటల నుంచి 11గంట వరకు విద్యుత్ సరఫరా ను నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

## నారపోగు రామకృష్ణ పై కత్తులతో దాడి

**చింతకాని,ఆగస్టు8 (మహా):** చింతకాని మండలం స్థానిక ఎస్సీ కాలనీ చెందిన నారపోగు రామకృష్ణ అనే వ్యక్తిని అదే కాలనీ కొంతమంది దుండగులు అర్ధరాత్రి నారపోగు రామకృష్ణ హత్య చేసేందుకు కత్తులతో కర్రలతో రాళ్లతో కొట్టి రాయపరిచారు.తీవ్రంగా గాయపడ్డ రామకృష్ణను ఖమ్మం ప్రభుత్వ హాస్పటల్ తరలించగా రామకృష్ణ ఆరోగ్యం మరింత విషమంగా ఉండడంతో ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించినట్లు సమాచారం.

## విద్యుత్ షాక్ నివారణకు ప్రజల్లో అవగాహన సదస్సు

**తల్లాడ, ఆగస్టు, 8, (మహా ):** విద్యుత్ శాఖ ఉన్నత స్థాయి అధికారుల ఆదేశానుసారము తల్లాడ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని మల్లారం గ్రామంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. గృహములలో వస్త్రములు ఎండపెట్టుకునే, ఇతర అవసరముల నిమిత్తమై కట్టుకునే దండెములు ఇనుప తీగతో కట్టటం వలన గృహములోని విద్యుత్ వైరింగ్ తీగలు, ఫాన్లు లేక నీటి మోటర్లు షార్ట్ అయినప్పుడు వాటినుంచి రిటర్న్ విద్యుత్ సరఫరా జరిగి బట్టలు ఎండవేస్తున్న ఇనుపతీగ ద్వారా షాక్ తగిలి ఎంతోమంది మృత్యువాత పడటం జరుగుతున్నది. ఇట్టి సంఘటనలను నివారించుటకు ప్రజలకు అవగాన కల్పించి ఇనుపతీగ దండెము స్థానంలో ప్లాస్టిక్ లేక నైలాన్ వైరును దండెము గా కట్టుట వలన ప్రయోజనములపై అవగాహన చైతన్య పరిచారు.

## ఫోటో,వీడియో గ్రాఫర్స్ అసోసియన్ ఎన్నిక



**ముదిగొండ ఆగస్టు 8 మహా:** ముదిగొండ మచ్చా వీరయ్య భవనంలో ఫోటో,వీడియో జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో మండల ఫోటో,వీడియో అసోసియేషన్ ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు.ఎన్నికల ప్రక్రియలు రెండు ప్యానల్ లో భాగంగా పోటీలో,1ఒక ప్యానల్ నుంచి బొడ్డు వీరబాబు(ఆటో గుర్తు)2.రెండో ప్యానల్ నుంచి సామల కోటేశ్వరరావు ప్యానల్(బ్యాట్ గుర్తు) పోటీ చేశారు.40 ఓట్లు పోలవ్వగా బ్యాట్ గుర్తు అభ్యర్థకి 26 ఓట్లు రాగా,ఆటో గుర్తు అభ్యర్థికు అభ్యర్థికి.14 ఓట్ల వచ్చాయి.12 ఓట్ల మెజారిటీతో సామల కోటేశ్వరరావు ప్యానల్(బ్యాట్ గుర్తు) విజయం సాధించారు.అధ్యక్షులు సామల కోటేశ్వరరావు మాట్లాడుతూ నా గెలుపుకు సహకరించిన ముదిగొండ మండల ఫోటో,వీడియో గ్రాఫర్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. అసోసియేషన్ అభివృద్ధి పట్ల,ఫోటో వీడియో గ్రాఫర్ ల,సమస్యలపై బాధ్యతతో దృష్టి సారించి పరిష్కారానికి కృషి చేస్తానని సామాల కోటేశ్వరరావు చెప్పారు.ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మారగాని వెంకట్,జిల్లా కోశాధికారి తిరుపతిరావు,ఖమ్మం టౌన్ అధ్యక్షులు రఘు,జిల్లా ఉపాధ్యక్షులు రాంబాబు,దామోదర్ మండల నాయకులు ఓరుగంటి లక్ష్మయ్య,కందిమల్ల నాగేశ్వరరావు,ఎస్కే జాని తదితరులు పాల్గొన్నారు.

## 11న ముదిగొండ సొసైటీ కార్యాలయం ప్రారంభం



**ముదిగొండ ఆగస్టు 8 మహా:** ముదిగొండలో నూతనంగా నిర్మాణం చేసిన సొసైటీ కార్యాలయం భవనంను ఈనెల 11న రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కచే ప్రారంభించనున్నట్లు సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండస్వామి తెలిపారు.సొసైటీ పాలకవర్గం సమావేశం కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి మాట్లాడారు.రూ 20 లక్షలు వ్యయంతో కార్యాలయ భవనాన్ని నూతనంగా నిర్మాణం చేశామన్నారు.రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన అందిస్తుందన్నారు.సొసైటీ డైరెక్టర్లు,రైతులు,సిబ్బంది కార్యాలయ భవనం ప్రారంభానికి సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

## క్యూబాకు సంఘీభావ నిధి సేకరణ




**ముదిగొండ ఆగస్టు 8 మహా:** ముదిగొండ గ్రానైట్ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో క్యూబాకు సంఘీభావ నిధి సేకరణ శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ టీఎస్ కళ్యాణ్ మాట్లాడుతూ క్యూబాపై,అమెరికా ఆంక్షలు ఎత్తేయాలని,క్యూబాకు సంఘీభావంగా కార్మిక లోకం అండగా ఉండాలన్నారు.ఆర్థికంగా నష్టపోయిన క్యూబాను ఆదుకునేందుకు నిధులు అందించాలన్నారు.అమెరికా ఆంక్షలు ఎదుర్కొంటున్న క్యూబాకు ఆర్థికంగా మద్దతు ఇచ్చేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.అమెరికా సామ్రాజ్యవాదాన్ని ఎదిరించి,దేశ సార్వభౌమధికారం కోసం పోరాడుతున్న క్యూబా దేశ ప్రజలకు శ్రామికులు, కార్మికులు సంఘీభావంగా మద్దతు ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రానైట్ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు వట్టికూటి వెంకటేశ్వర్లు, ఉపేందర్,వెంకటేష్,రమేష్,శ్రీను నాగరాజు, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి పూజలు చేసిన రేగళ్ల శ్రీనివాసరావు..



**తల్లాడ, ఆగస్టు 8 ( మహా):** తల్లాడ పట్టణంలోని వైరా వైపు వెళ్లే రోడ్డులో పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న అమ్మవారి దేవాలయంలో వరలక్ష్మీ వ్రతం, శ్రావణ శుక్రవారం సందర్భంగా తల్లాడ మండలంలోని గంగదేవిపాడు గ్రామానికి చెందిన రేగళ్ల శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు వెదురు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక తీర్థప్రసాదాలను స్వీకరించారు. అదేవిధంగా మహిళా భక్తులు అధిక సంఖ్యలో హాజరై వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా రేగళ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ పంటలు బాగా పండి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానికులు పాల్గొన్నారు.

# కుర్చీ ధ్యాసే తప్పా ప్రజల బాధలు పట్టవా..!

## కాంగ్రెస్ మాయమాటలతో గారడి చేస్తుంది

- ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో మాదే విజయం
- మీడియా సమావేశంలో భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల కో ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి





**ఖమ్మం, మహా:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మాయమాటలతో ముంచి, పాలనను గాలికొదిలేసిందని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జాతీయ నాయకులు, కర్ణాటక-తమిళనాడు రాష్ట్రాల కో-ఇన్‌ఛార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ, ప్రపంచంలోని అగ్ర ఆర్థిక శక్తుల్లో నాలుగో స్థానానికి చేరిందని చెప్పారు. ఇది రాజకీయ నాయకత్వ సమర్థతకు నిదర్శనమన్నారు. "మోదీ ప్రజల మధ్యకు వచ్చి సేవకుడిగా ఉంటారు, కానీ మన రాష్ట్ర నాయకులకు అధికారమే పరమావధి. వాళ్లకు 'కుర్చీ ఫస్ట్, ప్రజలు నెక్స్ట్, దేశం లాస్ట్.' మాకు మాత్రం 'దేశమే మొదటి ఆదేశం'," అని అన్నారు.

### ప్రజల సమస్యల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సుధాకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

### రైతుల రుణమాఫీ..

ఇప్పటికీ రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదని ఆయన అన్నారు.

### విద్యార్థుల హాస్టళ్లు...

విద్యార్థుల హాస్టళ్లలో నాణ్యమైన ఆహారం లేకపోవడం వల్ల పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు.

### నిరుద్యోగులు...

నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తుంటే, ప్రభుత్వం మాత్రం తమ ఊహల్లో విహరిస్తోందని విమర్శించారు.

### అంటువ్యాధులు..

రైతుల ఎరువుల కొరత, పారిశుద్ధ్య లోపాల వల్ల డెంగ్యూ లాంటి విషజ్వరాలు వ్యాపిస్తున్నాయని, ఖమ్మంలో వారం రోజుల్లోనే నాలుగు మరణాలు సంభవించాయని తెలిపారు. ఇది పాలకుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అని అన్నారు.

### ఇందిరమ్మ ఇళ్లు, నిధుల వినియోగం

ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ప్రభుత్వం మోసం చేసిందని, కేంద్రం నిధులిస్తున్నా రాష్ట్రం అవినీతికి పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. "ఇళ్లు అనేది కేవలం కల కాదు, ప్రజల హక్కు. దాన్ని ఆలస్యం చేయడం పుణ్యం కాదు," అని అన్నారు.

### ప్రజల అసంతృప్తి, భవిష్యత్ ఎన్నికలు

కాంగ్రెస్ ప్రభుత్వం మసిపూసి మారేడుకాయలు చేసి ప్రజలను మోసం చేస్తోందని, ప్రజల దుస్థితిపై పాలకులు కనీస అనుభూతి లేకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీకి అధికారం కట్టబెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు, పార్టీ కార్యాలయానికి వచ్చిన పొంగులేటి సుధాకర్ రెడ్డిని జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు సత్కరించారు. అనంతరం మహిళా నాయకులు ఆయనకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గేటెల విద్యాసాగర్, గోంగూర వెంకటేశ్వరరావు, దొంగల సత్యనారాయణ, నున్న రవికుమార్, అల్లిక అంజయ్య, సన్నీ ఉదయ్ ప్రతాప్, మండడపు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
9-8-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# 42 శాతం బీసీల రిజర్వేషన్ల సాధన కోసం
# ఈనెల 12న ధర్నా

**కూసుమంచి, మహా:** రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఈనెల 12న మండల కేంద్రంలో నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని పద్మారెడ్డి భవనంలో ఎడవల్లి రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన మండల కార్యదర్శివర్గ సభ్యుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కులగణన పూర్తి అయిందని దీని ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టగా అన్ని పార్టీల రాజకీయ పార్టీలూ మద్దతు ఇచ్చాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బిసి రిజర్వేషన్ అమల్లో బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ ను అడ్డుకుంటుందని, రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్సును పంపిస్తే గవర్నర్ జాప్యం చేస్తున్నారని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లను బిజెపి పాలిత ప్రాంతాలలో అమలు చేస్తూ ఆ పార్టీ నాయకులు ఇక్కడ అడ్డుకోవడం బిజెపి ద్వంద వైఖరి బయటపడిందని విమర్శించారు. బిసి రిజర్వేషన్లలో ముస్లింలను తొలగించాలని అక్రమ డిమాండ్ ను బిజెపి ముందుకు తీసుకొస్తుందని, కానీ గుజరాత్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, లాంటి బీజేపీ పాలిత రాష్ట్రాలలో ముస్లింలకు రిజర్వేషన్లు అమలు చేస్తూ.. తెలంగాణలో మాత్రం అమలు




చేయకూడదని అడ్డు తగడమేంటని ఆయన ప్రశ్నించారు. దీనిపై సామాజిక న్యాయం కోరే శక్తులన్నీ ఆలోచించి, బిసి రిజర్వేషన్లకు అందరూ మద్దతు తెలిపాలని ఆయన పిలుపునిచ్చారు. బిసి 42 శాతం రిజర్వేషన్ అమల్లో కాంగ్రెస్ పార్టీ మిగతా పార్టీని కలుపుకొని ముందుకు సాగాలని సూచించారు. దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) చేపట్టాలన్న ఎన్నికల కమిషన్ ప్రత్యామ్నాయని బిజెపి స్వార్థపూరితంగా ఉపయోగించుకుంటుందని, సవరణ పేరు తో దొంగ ఓట్లను బిజెపి భారీ నేరపూరిత మోసానికి పాల్పడుతుందని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారని గుర్తు చేశారు. మహాదేవపుర అసెంబ్లీ నియోజకవర్గంలో 1,00,250 దొంగ ఓట్లు ఉన్నట్లు రుజువైందని, దేశంలో బిజెపి ఇలాంటి మోసాలకు పాల్పడి, ప్రజాస్వామ్యాన్ని విధ్వంసం చేసే కుట్రలు పన్నుతోందని విమర్శించారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, జిల్లా నాయకులు మల్లెల సన్మతరావు, బషీరుద్దీన్, మండల కార్యదర్శివర్గ సభ్యులు శీలం గురుమూర్తి, బిక్కసాని గంగాధర్, కర్ణబాబు,గన్య నాయక్, సోషల్ మీడియా ఇంచార్జ్ కార్తిక్, పాల్గొన్నారు

## దివ్యాంగ ఉద్యోగుల సంక్షేమ ఉత్తర్వులపై హర్షం



**టేకులపల్లి - మహా :** దివ్యాంగ ఉపాధ్యాయ ఉద్యోగులకు బదిలీల నుండి మినహాయింపు ఇవ్వదలచిన నిర్ణయాన్ని హర్షిస్తూ టేకులపల్లి మండల కేంద్రంలో తెలంగాణ దివ్యాంగ ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు లక్ష్మ నాయక్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం జీవో ఎమ్మెస్ నెంబర్ 34 ద్వారా 70% దివ్యాంగత కలిగిన ప్రభుత్వ ఉద్యోగులకు మానసిక దివ్యంగత ఉన్న పిల్లల తల్లిదండ్రులకు అలాగే 70 శాతం కలిగిన అనాధ్ధరిత కుటుంబ సభ్యులు సంచారితులకు ఉన్న ఉద్యోగుల సాధారణ బదిలీ నుంచి మినాయింపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ భద్రాద్రి జిల్లా సాధారణ బదిలీలు మీనా హింబు ఇస్తూ ఇవ్వడాన్ని సంతోషం ప్రకటించారు ఈ నిర్ణయాన్ని దివ్యాంగుల ఉద్యోగ స్థితిలో స్థిరిత తోడ్పడడమే కాకుండా వారి కుటుంబ జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ఒక చరిత్ర ఆత్మగా దశగా నిలుస్తుంది అని దివ్యాంగ జిల్లాల ప్రధాన కార్యదర్శి లక్ష్మ నాయక అభిప్రాయపడ్డారు.

## కలెక్టర్ కు రాఖీ కట్టిన న్యాయవాదులు



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 08 (మహా):** రక్షాబంధన్ పర్వదినం పురస్కరించుకొని శుక్రవారం కొత్తగూడెం బార్ అసోసియేషన్ మహిళా న్యాయవాదులు కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్టకు రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జనపరెడ్డి గోపికృష్ణ న్యాయవాది మరియు జూనియర్ మహిళ న్యాయవాదులు ఆర్తి మక్కడ్, నకరికంటి ఉమా, యాస మౌనిక, అరుణ లత, అలేఖ్య తదితరుల న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 10న నెల నెల ఉచిత వైద్య శిబిరం

**నేలకొండపల్లి, ఆగస్టు 8 మహా:** ఈనెల 10వ తేదీ ఆదివారమున నేలకొండపల్లి సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధర్ రావు (ఎన్.జి.ఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో జరిగే నెల నెల ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎన్జీఆర్ ఫౌండేషన్ కన్వీనర్ ఎటుకూరి రామారావు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఈ వైద్య శిబిరంలో బీపీ షుగర్ తో పాటు ఇతర అనారోగ్య సమస్యలకు కూడా ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. వైద్య శిబిరంలో డాక్టర్ గుడిపూడి రాజేష్ ఎంబిబిఎస్, డిఎన్బి అండ్ ఈఎన్టి, డాక్టర్ కొల్లి అనుదీప్ ఎంబిబిఎస్, ఎండి (జనరల్ మెడిసిన్) రోగులకు వైద్య సేవలు అందిస్తారన్నారు. షుగర్ పరీక్షలు ముందుగా చేయించుకుని రావాలన్నారు. బీపీ షుగర్ రోగులకు వంద రూపాయలకే ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఖమ్మం శరత్ మాక్స్ విజన్ వారిచే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 6 గంటల నుండి 11 గంటల వరకు మాత్రమే వైద్య శిబిరం జరుగుతుందని ప్రజలు సకాలంలో హాజరై వైద్య సేవలు పొందాలని సూచించారు. పేదలకు వైద్యాన్ని మరింత అందుబాటులోకి తీసుకురావాలనే సేవా దృక్పథంతో నెలనెలా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మరింత సమాచారం కొరకు 9490098225, 9030897480, 9949592544, 9110364581 లను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో ఎన్జీఆర్ సేవా కమిటీ నిర్వాహకులు గుడవర్తి నాగేశ్వరరావు, కెవి రామిరెడ్డి, రచ్చ నరసింహారావు, కట్టెకోల వెంకన్న, బెల్లం లక్ష్మి, పగిడికత్తుల నాగేశ్వరరావు పాల్గొన్నారు.



## కార్మికుల్ని భ్రమల్లోఉంచి దోపిడీని కొనసాగిస్తున్న బూర్జువా రాజకీయాలు




**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 08 (మహా):** బుర్జువా రాజకీయ పార్టీలు కార్మికులను భ్రమల్లో వుంచి దోపిడీని యదేచ్ఛగా కొనసాగిస్తున్నాయి. దోపిడీ రాజకీయాల గుట్టును సమర్ధవంతంగా ఎదిరించాలని అందుకు కార్మిక వర్గానికి అవసరమైన రాజకీయ చైతన్యాన్ని అందించవలసిన బాధ్యత సిపిఎం పార్టీ పైన ఉందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం సాయిబాబు పేర్కొన్నారు. కార్మిక రంగంలో పనిచేస్తున్న సిపిఎం నాయకులు ,కార్యకర్తల జిల్లా విస్తృత సమావేశం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మాచారి అధ్యక్షతన మంచి కంటి భవన్లో జరిగింది. ఈ సమావేశంలో సాయిబాబు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం మతోన్మాద సిద్ధాంతాన్ని ఉపయోగించి కార్మిక వర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని తీవ్రంగా ప్రయత్నిస్తుందని విమర్శించారు. కార్మికుల సమస్యలకు కష్టాలకు కర్మ సిద్ధాంతానని జోడించి ప్రభుత్వం యదేచ్ఛగా తన దోపిడీ విధానాలను కొనసాగిస్తుందని విమర్శించారు .సంపద సృష్టికర్తలైన కార్మిక వర్గాన్ని సంఘటితం చేయడం ద్వారా పెట్టుబడిదారీ వ్యవస్థ సృష్టిస్తున్న అన్ని రకాల దోపిడీలను ప్రతిఘటించే శక్తి కార్మిక వర్గానికి వస్తుందని సాయిబాబు పేర్కొన్నారు. కార్మికులను విప్లవ రాజకీయాల వైపు నిలబడే విధంగా అవసరమైన రాజకీయ, సామాజిక, సాంస్కృతిక చైతన్యాన్ని ప్రత్యేకంగా అందించవలసిన బాధ్యత కార్మిక వర్గ పార్టీ అయినా సిపిఎం పై ఉందని సాయిబాబు పేర్కొన్నారు. ఆ దిశగా ట్రేడ్ యూనియన్ రంగంలో పనిచేస్తున్న సిపిఎం కార్యకర్తలు, నాయకులు మరింత సమర్ధవంతంగా కార్మికులకు ఆర్థిక, సామాజిక సాంస్కృతిక రంగాల్లో మార్క్సిస్టు చైతన్యాన్ని అందించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్పొరేట్ ఆర్థిక విధానాల దోపిడీ మతోన్మాద విచ్ఛిన్నకర విధానాలు ఏకకాలంలో కార్మికులపై దాడి చేస్తున్నాయని పేర్కొన్నారు. వాటిని ప్రతికటించడానికి సమరశీల పోరాటాలే ఏకైక మార్గమని అన్నారు

## సింగరేణి ఎస్ అండ్ పి సి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు పాత ఖాకి యూనిఫామ్‌నే కొనసాగించాలి

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 08 (మహా):** సింగరేణిలో పనిచేస్తున్న ఎస్ అండ్ పిసి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ కు ప్రస్తుతం ధరిస్తున్న ఖాకీ యూనిఫామ్ నే కొనసాగించాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు భూక్య రమేష్ డిమాండ్ చేశారు. స్థానిక ప్రకాశం స్టేడియంలో జరిగిన ఎస్ అండ్ పి సి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ వద్ద జరిగిన సమావేశంలో భూక్య రమేష్ మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు ఖాకీ యూనిఫామ్ నే ధరిస్తున్నారని అన్నారు . ఖాకీ యూనిఫాం లో పట్ల నిజాయితీ ,నిబద్ధత, రక్షణ కలిసి ఉంటాయని ఖాకీ యూనిఫామ్ నే కొనసాగించడం వల్ల మరింత బాధ్యత పెరుగుతుందని ఆయన అన్నారు . ప్రైవేటు సెక్యూరిటీ సంస్థ బడా కాంట్రాక్టర్ల సొంత పెత్తనాల వల్ల రంగులు మార్చి యూనిఫామ్లను అందించే పద్ధతిని విరమించుకోవాలని భూక్య రమేష్ డిమాండ్ చేశారు. ఈ విషయంలో సింగరేణి సి అండ్ ఎండి ని త్వరలోనే కలుస్తామన్నారు. సంబంధిత అధికారులకు వినతి పత్రాన్ని అందజేసి యూనిఫామ్ నీ కాపాడుకుంటామని ఆయన అన్నారు . సింగరేణి సంస్థ మనుగడ కోసం రక్షణలో భాగంగా ఎస్ అండ్ పిసి ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు చేస్తున్న సేవలు కష్టతరంతో కూడుకున్నప్పటికీ బాధ్యత కలిగిన కార్మికులుగా కొనసాగుతున్నారని ఈ సందర్భంగా సెక్యూరిటీ గార్డులను ఆయన అభినందించారు. సింగరేణి రక్షణకు సైనికుడిగా పని చేస్తున్న ఎస్ అండ్ పి సి ప్రైవేటు సెక్యూరిటీ గార్డులకు ఖాకీ యూనిఫామ్ ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.